పక్కా భవనాలకు శ్రీకారం

- ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయింపు
- పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

అనంతగిరి : మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1470లో మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిలు భవనాలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఒక్కో భవనం నిర్మాణానికి రూ.కోటి చొప్పున ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయి. కాగా, రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల్లోనే కొనసాగిస్తున్నారు. అనంతగిరిలో శిథిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే తహసీల్దార్ కార్యాలయం నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్, వ్యవసాయ, మండల సమాఖ్యా కార్యాలయాలను కూడా అద్దె భవనాల్లోనే కొనసాగిస్తున్నారు. ఇక పాత గ్రామపంచాయతీ భవనానికి మరమ్మతులు చేసి ఉపాధి హామీ, మండల పరిషత్ కార్యాలయానికి వినియోగిస్తున్నారు. దీంతో అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతూ సేవలు అందిస్తున్నారు. కాగా ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు కావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనుల త్వరితగతిన ప్రారంభించి భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.


అద్దె భవనంలో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్

ఉత్తమ్, పద్మావతిల సహకారంతో మండలాభివృద్ధి


ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సహకారంతో అనంతగిరి మండలం అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వ కార్యాలయాలను ఒకేచోట నిర్మిస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది.
– ముస్కు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, అనంతగిరి

మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన


నూతన ప్రభుత్వ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించాం. నూతన భవనాల నిర్మాణానికి త్వరలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుంది.
– ఆర్డీఓ సూర్యనారాయణ

క్లుప్తంగా

తరుణ్ చుగ్‌ను కలిసిన శానంపూడి సైదిరెడ్డి


తరుణ్ చుగ్‌తో మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్‌ను బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బుధవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌తో కలిసి రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన

పాలకవీడు : మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించేందుకు శంకుస్థాపన ఏర్పాట్లను ఆర్డీఓ శ్రీనివాసులు తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీపీ భూక్యా గోపాల్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నాయకులు ఎంపీటీసీ ఉపేందర్, నీమానాయక్, జనార్దనాచారి, వెచ్చా సందీప్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరికి సాధారణ కాన్పులు


తల్లి, బిడ్డతో స్టాఫ్ నర్సు స్వాతి, సిబ్బంది

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు ఎస్‌కే ఫాతిమా, చింతమళ్ల స్వాతిలకు బుధవారం స్టాఫ్ నర్సు స్వాతి సాధారణ ప్రసవాలు నిర్వహించారు. కాగా, ఆరోగ్య కేంద్రంలో ఒక్కరే స్టాఫ్ నర్సు ఉన్నారని, మరో ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమిస్తే సాధారణ కాన్పులు పెరుగుతాయని నేరేడుచర్ల ప్రజలు అంటున్నారు.

జిల్లా కమిటీ సభ్యుడిగా చిలక నాగేశ్వరరావు


నాగేశ్వరరావు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : దివ్యాంగుల హక్కుల చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా చింతలపాలెం మండలానికి చెందిన చిలక నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనను ఎంపిక చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాలువ లైనింగ్ పనుల పరిశీలన

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరి వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ నుంచి మట్టపల్లి మేజర్ కాల్వ వరకు జరుగుతున్న లైనింగ్ పనులను జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఇరిగేషన్ డీఈ భిక్షంతో కలిసి బుధవారం పరిశీలించారు. కాలువ లైనింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

పోస్టల్ వర్కర్ల దినోత్సవం


పోస్టల్ వర్కర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని పోస్టల్ కార్యాలయంలో పోస్టల్ వర్కర్ల దినోత్సవాన్ని బుధవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ వర్కర్లు వినాయక్, మనోజ్, అశ్వినిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోనల్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, విశ్వనాథం తదితరులు ఉన్నారు.

కేసులు నమోదు చేయాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

హుజూర్‌నగర్ : నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు చందర్‌రావు, యువజన సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.భిక్షం, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మీసాల వీరబాబు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ 4వ తేదీన కేజీ టూ పీజీ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు శ్రీను, సతీష్, ఉదయ్, గణేష్, అఫర్, నిఖిల్, జ్యోతి, తదితదిరులు పాల్గొన్నారు.

బీజేపీ హయాంలోనే దేశాభివృద్ధి


బీజేపీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : బీజేపీ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకుడు ఓర్సు వేలంగ రాజు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చీదెళ్ల వెంకటసతీష్, ముక్క శ్రీనివాస్‌గౌడ్‌లను వారు బీజేపీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సుస్థిరపాలనలో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, ఓరుగంటి కిట్టు, పురుషోత్తం, చిలుకూరు శ్రీను, జల్లా జనార్దన్‌రావు, మునగాల శ్రీను, వంగా పిచ్చయ్య, రవికుమార్ ఉన్నారు.

భక్తుల సౌకర్యార్థం అదనపు గదుల నిర్మాణం

హుజూర్‌నగర్ : పట్టణంలోని పోచమ్మ (ముత్యాలమ్మ) ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను బుధవారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో పోచమ్మ గుడి వద్ద అదనపు గదుల నిర్మాణానికి మంజూరు చేసిన రూ.10 లక్షలతో కోసం అదనపు గదులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. ముందుగా ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి చింతకాయల రాము, ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు టి.ప్రసాద్, అశోక్, వీరస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పోచమ్మ ఆలయం వద్ద యరగాని నాగన్న, తన్నీరు మల్లికార్జున్, తదితరులు

‘రైతు భరోసా’పై ప్రజాభిప్రాయ సేకరణ


మఠంపల్లి : మాట్లాడుతున్న డీసీఈఓ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రంతో పాటు బేతవోలు, నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల్లో బుధవారం రైతు భరోసా పథకం అమలుపై రైతుల ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకే రైతు భరోసా ఇవ్వాలని కొందరు రైతులు తమ అభిప్రాయాలు తెలపగా, 10 ఎకరాల వరకు ఇవ్వాలని పలువురు రైతులు తమ అభిప్రాయాలను అధికారులకు తెలిపారు. గుట్టలు, వెంచర్లు కలిగిన భూములకు రైతు భరోసా ఇవ్వవద్దన్నారు. పంటలకు మద్దతు ధర చెల్లించాలని రైతులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిటర్లు శ్రీనివాస్, అంబేద్కర్, మానిటరింగ్ అధికారి బడేసాబ్, పీఏసీఎస్ చైర్మన్లు కొండా సైదయ్య, అలసకాని జనార్దన్, బజ్జూరి రవీందర్‌రెడ్డి, ఏఓ శ్రీధర్, సీఈఓలు సాకి వెంకటేశ్వర్లు, చిలువేరు లక్ష్మీనారాయణ, పాషా, ఏఈఓ శిరీష, చంద్రశేఖర్, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

రాయినిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో..

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం రైతు భరోసా పథకం అమలుపై ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ మాట్లాడుతూ.. సాగు భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తింపజేయాలని రైతులు తమ అభిప్రాయాలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీ బాల్దురి సందీప్, మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి రామనాథం, ఏఓ స్వర్ణ, ఏఈఓ గోపి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పది ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి

మఠంపల్లి : మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో రైతు భరోసా పథకం అమలుపై బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించి రైతుల అభిప్రాయాలు సేకరించారు. రైతు భరోసాని 10 ఎకరాల వరకు అందజేయాలని పలువురు రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అందించాలన్నారు. కాగా, రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు డీసీ ఈఓ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.అంజయ్య తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బా బునాయక్, సీఓ తిరుపతయ్య, నాయకులు, రై తులు సాముల శివారెడ్డి, అరుణాసైదులు, కొమ్ము కరుణ, ప్రభుదాసు, డైరెక్టర్లు రామనరసయ్య, లింగయ్యగౌడ్, రామనర్సమ్మ, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

‘గర్భిణుల రికార్డు’ వందశాతం నమోదు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గర్భిణుల రికార్డు వందశాతం నమోదు చేయాలని మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం జిల్లా అధికారిణి జయశాంసుందర్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. గర్భిణులను ప్రతివారం పీహెచ్‌సీకి తీసుకువచ్చి పరీక్షల అనంతరం టీకాలు వేయించాలన్నారు. రక్తహీనత ఉన్నవారికి డాక్టర్ సలహాల మేరకు ఐరన్ మాత్రలు, ఇంజక్షన్లు అందించాలని తెలిపారు. గర్భిణులకు సలహాలు, సూచనలు ఇస్తూ ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని, ఇద్దరు పిల్లలు ఉన్న మహిళలకు కుటుంబ నియంత్రణ గురించి అవగాహన కల్పించాలన్నారు. లింగనిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించిన వారిపై పీసీపీఎన్డీటీ యాక్ట్ ప్రకారం కఠినమైన శిక్షలు పడేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం గర్భిణుల నమోదు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బస్తీ దవఖానా డాక్టర్ కళ్యాణి, సీహెచ్‌ఓ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ గూడెపు రమేష్, నర్సు జ్యోతి, సంతోషి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి జయశ్యాంసుందర్

డబుల్ రోడ్డు పనుల అడ్డగింత


డబుల్ రోడ్డు పనులను అడ్డుకుంటున్న రైతులు

చిలుకూరు : మండల కేంద్రంలోని బేతవోలు క్రాస్ రోడ్డు నుంచి బేతవోలు వరకు బుధవారం ప్రారంభించిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మొదటి రోజే పలువులు రైతులు అడ్డుకున్నారు. బేతవోలు క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు పక్కన గల పొలాల్లో మట్టిని తోడి రోడ్డు పనులకు పోస్తుండడంతో రైతులు పనులను అడ్డుకున్నారు. పొలాల్లో మట్టిని తవ్వితే గుంతలు పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులకు బయటి నుంచి మట్టిని తోలుకోవాలని అన్నారు. కాగా, రోడ్డు విస్తరణ పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

రికార్డుల తనిఖీ

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్‌తండా, కామంచికుంటతండా గ్రామపంచాయతీల్లో బుధవారం ఆయా గ్రామాల ప్రత్యేక అధికారి, మండల గణాంక అధికారి అశోక్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల ఆదాయ, వ్యయ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాల్లో విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శులు చంటి, సరిత తదితరులు ఉన్నారు.

రైతు భరోసా విడుదల చేయాలి

మఠంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.7500ల రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్ కోరారు. బుధవారం మఠంపల్లిలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఎం మండల నాయకలు సయ్యద్ రన్‌మియా, కంటు కోటయ్య, పాడిశెట్టి రాము, వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్ అన్నారు. చింతలపాలెంలో ఇరువురికి డయేరియా లక్షణాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో బుధవారం ఎస్సీ కాలనీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వీధుల్లో బ్లీచింగ్ చల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషిత నీరు, ఆహార పదార్థాలు తీసుకోవద్దని సూచించారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని చెప్పారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి పోస్టర్‌ను బుధవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు పోటు లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి మేకల కనకారావులు మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం ఖమ్మం పట్టణంలో నిర్వహించబోయే సభకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, శ్రీను, సుందరయ్య, మాశెట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య, లచ్చయ్య, కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

నడిగూడెం : హైదరాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణాల అబ్రహం కోరారు. బుధవారం నడిగూడెం మండలంలోని వల్లాపురంలో ఆవిర్భావ దినోత్సవ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అమరబోయిన జయరాజు, గ్రామ అధ్యక్షుడు నూకపంగు వెంకన్న, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేస్తేనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు


కోదాడరూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, అధికారులు


మఠంపల్లిలో ఎంపీపీ దంపతులను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీలు, అధికారులు

కోదాడరూరల్ : ప్రజాప్రతినిధులు పనిచేసిన ఐదేళ్ల పదవీ కాలంలో ప్రజా సేవచేసి పదవికి వన్నె తెస్తేనే మంచి నాయకుడిగా గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. కోదాడ మండల పరిషత్ పాలకవర్గ పదవీకాలం బుధవారం ముగియడంతో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన ఐదేళ్ల కాలంలో గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు చేసిన సేవలు ప్రజలకు గుర్తుండి పోతాయన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణిబ్రహ్మయ్య, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ ఎంపీపీ లిక్క గుర్వమ్మ వెంకటయ్య, పీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, ఎంపీటీసీలు శంకరశెట్టి కోటేశ్వరరావు, సింగారెడ్డి హిమబిందు సుమన్‌రెడ్డి, క్రాంతికుమార్, శ్రీలత, సౌజన్య, నాయకులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, సాధినేని అప్పారావు, ఎంపీడీఓ రాంచందర్‌రావు, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.

జెడ్పీటీసీ సైదిరెడ్డికి సన్మానం

హుజూర్‌నగర్ : సూర్యాపేటలో బుధవారం జరిగిన జిల్లా పరిషత్ పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో హుజూర్‌నగర్ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డిని జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక శాలువాతో సన్మానించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, జెడ్పీ సీఈఓ అప్పారావు, డిప్యూటీ సీఈఓ, జెడ్పీటీసీలు ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు

ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం

చిలుకూరు : పదవీ కాలం పూర్తి అయిన చిలుకూరు మండల పరిషత్ పాలకవర్గాన్ని బుధవారం అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు జానిమియా, ఎంపీటీసీలు బెల్లంకొండ రమణ నాగయ్య, మండవ శైలజ చిన్నా, వడ్డేపల్లి కళ్యాణ్ కోటేష్, మద్ది పద్మా, సైదాబాబు, కృష్ణ చైతన్య, గువ్వల జయమ్మ, మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసేవ సంతృప్తినిచ్చింది

పాలకవీడు : మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అండదండలతో ఎంపీపీగా ఐదేళ్లు ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పాలకవర్గ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహచర ప్రజాప్రతినిధులు, అధికారులు పాలకవర్గాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శంకర్, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ లక్ష్మి, జెడ్పీటీసీ మాళోతు బుజ్జిమోతీలాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : జెడ్పీటీసీ సైదిరెడ్డిని సన్మానిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక

మండల పరిషత్ పాలకవర్గానికి సన్మానం

మఠంపల్లి : పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా మఠంపల్లి ఎంపీపీ పార్వతీ కొండానాయక్ దంపతులు, ఎంపీటీలను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాజీ ఎంపీపీలు, అధికారులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సాముల శివారెడ్డి, కుమ్మరికుంట్ల లక్ష్మీవెంకటనారాయణ, మామిడి సోమమ్మ, యూకులు మంజీనాయక్, కిషోర్‌రెడ్డి, అరుణాసైదులు, బచ్చలకూరి బాబు, నవీన్‌నాయక్, గురువయ్య, భాస్కర్‌నాయక్, దుర్గయ్యగౌడ్ నిజాం, తులసీరామ్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమాదేవి, రిటైర్డ్ ఎంపీడీఓ జానకిరాములు, అధికారులు, ఎంపీటీసీలు, ఉద్యోగులు, కార్యదర్శులు పాల్గొన్నారు.


చిలుకూరులో ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న ఎంపీడీఓ, అధికారులు


పాలకవీడులో మండల పరిషత్ పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భూక్యా గోపాల్

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాతసేవ, ప్రాతఃకాలార్చన, నిత్యహోమం, మూలవిరాట్ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. విష్వక్సేనారాధన, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణ వేడుక పూర్తిగావించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రవేశానంతరం నీరాజన మంత్ర పుష్పాలతో మహా నివేదన గావించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం


బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు, నాయకులు

కోదాడరూరల్ : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఎక్కడ పనిచేసినా ప్రజల మన్ననలు పొందాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడిబండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఐదుగురు ఉపాధ్యాయులకు బుధవారం పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్‌ఎం కె.విమలకుమారి, టి.నాగిరెడ్డి, ఫి.భిక్షం, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రగతికి పెద్దపీట

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతికి పెద్దపీట వేస్తోందని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల సంఘమిత్ర భవనం ఆధునీకరణ, అభివృద్ధి పనులను డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, ఏపీఎం తుమ్మల స్వరూప, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగమ్మ పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, డీసీఎంఎస్ డైరెక్టర్, ఎంపీడీఓ

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ


నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఎంఈఓ

కోదాడరూరల్ : జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, డిక్షనరీలు పంపిణీ చేయడం అభినందనీయమని ఎంఈఓ సలీంషరీఫ్ అన్నారు. బుధవారం కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా కోదాడ బాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ బుక్స్, డిక్షనరీలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో షాబుద్దీన్, నిరంజన్, కొండల్‌రెడ్డి, బుడిగం నరేష్, బడుగుల సైదులు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మోతె : మండల పరిధిలోని సిరికొండ, లాల్‌తండా, బీక్యతండాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కీలుకాని సోమయ్య, సోమమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కీలుకాని లక్ష్మణ్ పెన్నులు, పెన్సిళ్లు, నోటు బుక్స్ అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు కీలుకాని వెంకన్న, కీలుకాని వీరన్న, ఉపాధ్యాయులు చొక్కారావు, అనంతుల వెంకన్న, మాజీ సర్పంచ్‌లు ఉమా వెంకన్న, ఝాన్సీ బాబు, సీపీఎం నాయకులు కాంపాటి శ్రీను, స్వరాజ్యం పాల్గొన్నారు.